

# కరెంట్ మీటర్

మీ జోక్.. మీకేనా?

**1** పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ఉగాండాకు చెందిన మారథాన్ రన్నర్ ఒకరు ఇటీవల ప్రియుడి ఘాతుకానికి బలైపోయి, కాలిన గాయాలతో మరణించారు. ఆ క్రీడాకారిణి పేరేంటి?

**2** 147 ఏండ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టెస్ట్ ఆడే ఏడు దేశాలపై తన మొదటి ఏడు సెంచరీలు సాధించిన తొలి ఆటగాడిగా ఎవరు రికార్డు సృష్టించారు?

**3** ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఏషియా (ఓసీఏ)కు తొలిసారిగా అధ్యక్షుడిగా ఎన్నికైన భారతీయుడు ఎవరు?

**4** డివోర్స్ పేరుతో కొత్త పెర్ఫ్యూమ్‌ను మార్కెట్లోకి తీసుకురాబోతున్నట్టు దుబాయ్ యువరాణి ప్రకటించారు. ఆమె ఎవరు?

**5** యాపిల్ ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్ (6.7 అంగుళాలు)కు 6.74 అడుగుల నమూనాను ఓ భారత సంతతి యూట్యూబర్ సృష్టించాడు. ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ నమూనాగా గిన్నిస్ రికార్డులకెక్కిన ఈ ఫోన్‌ను ఎవరు రూపొందించారు?

**6** ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో తోడేళ్లు మనుషులపై దాడిచేస్తున్న ఘటనలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దీంతో ఆ రాష్ట్రం తోడేళ్ల గుంపును పట్టుకోవడానికి కార్యాచరణకు దిగింది. దీని పేరేంటి?

**7** సమయాన్ని కచ్చితంగా కొలవడానికి ఇప్పటికే అణు (అటామిక్) గడియారాలు వాడుకలో ఉన్నాయి. మరింత కచ్చితత్వం సాధించే దిశగా శాస్త్రవేత్తలు న్యూక్లియర్ గడియారాన్ని రూపొందించారు. వాళ్లు ఏ దేశానికి చెందినవారు?

**8** భూగోళాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వివిధ రకాల కాలుష్యం ప్రధానమైంది. ఈ నేపథ్యంలో భూమ్మీద అతిపెద్ద ప్లాస్టిక్ కాలుష్య దేశంగా ఏ దేశం వార్తల్లో నిలిచింది?

**9** తెలంగాణ ప్రభుత్వం 2015 నుంచి ప్రతి ఏటా తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు పేరుమీదుగా 'కాళోజీ పురస్కారం' ప్రదానం చేస్తున్నది. ఈ ఏడాది ఆ విశిష్ట పురస్కారం ఎవరు అందుకున్నారు?

**10** ఓ దేశాధినేత 600 రోల్స్ రాయిస్ కార్లు, 450 ఫెరారీలు, 380 బెంట్లీ కార్లు సహా ఏడువేల కార్లు కలిగి ఉన్నట్టు వార్తలు వచ్చాయి. అపర కుబేరుడిగా ప్రసిద్ధి చెందిన ఆ దేశాధినేత ఎవరు?






















## జవాబులు

1. రెబెక్కా చెప్టెగి
2. ఇంగ్లండ్ కెప్టెన్ ఓలీ పోప్
3. రణ్‌ధీర్ సింగ్ (ఒలింపిక్స్‌లో ఐదుసార్లు షూటింగ్ పోటీలకు వెళ్లారు)
4. ప్రిన్సెస్ షేఖా మాహ్రా
5. అరుణ్ మైనీ
6. ఆపరేషన్ భేడియా
7. అమెరికా
8. భారత్ (ఏడాదికి 10.2 మిలియన్ టన్నులు)
9. ప్రముఖ రచయిత నలిమెల భాస్కర్ (మలయాళీ నవల అనువాదం 'స్మారక శిలలు'కు 2013లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.)
10. ఆగ్నేయాసియా దేశం బ్రూనై సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియా